# అనాథ

సాయంత్రం. ఠంగు ఠంగున నాలుగు గంటలుకొట్టింది. ఉత్సాహంగా వార్డు కిటికీ దగ్గరకు పరుగెత్తాను. డాక్టర్ యామిని కంఠస్వరం చెవిలో మారుమ్రోగింది—మళ్ళీ "బెడ్ రెస్ట్ తీసుకోవాలి. కనీసం నెలరోజులైనా ఆస్పత్రిలో ఉండాలి" అని.

నెల రోజులే? అంటే ఇంకా ఇరవైతొమ్మిది రోజులు!

"ఇంటిదగ్గరుండే మీరు చెప్పిన మందులు తీసుకుంటాను, డాక్టర్" అని కూడా అన్నాను. ఆవిడ వినిపించుకుంటేనా?

"అదేంకుదరదు లలితా. ఆస్పత్రిలో అయితే కట్టిపడేసినట్లు విశ్రాంతి తీసుకుంటారుగానీ ఇంటిదగ్గరయితే, ఆ పనీ ఈ పనీ చేస్తూనే ఉంటారు....."

నిస్సహాయంగా వారివైపు చూచాను. డాక్టర్ యామిని మాటలు తు. చ. తప్పకుండా ఆచరించాలనే నిర్ణయం కన్పిస్తున్నది.

"ఎంత త్వరగా చేరితే అంత మంచిది." ఆవిడ స్టెతస్కోపు తీసుకొని వెళ్ళిపోయింది.

అప్పటికప్పుడే ఇక్కడ బందీనయిపోయాను. ఇంటిదగ్గర బాబు, పాప "అమ్మ రాలేదేం?" అని ఏడ్చుఉంటారుకూడా!

మూడవ అంతస్తులో కిటికీదగ్గర నిల్చునిఉన్న నాకు ఆస్పత్రి గేటులోనుంచి త్రోసుకువస్తున్న జనసముదాయం చిన్న చిన్న బొమ్మల్లా కనిపిస్తున్నారు. ఎందరో తల్లులు, తండ్రులు, సోదరీ సోదరులు, భర్తలు, భార్యలు, రకరకాల బంధువర్గాలవారూ ఆతురతతో, ప్రేమతో, ఉత్సాహంతో తమ తమ రోగుల కోసం పరుగెత్తుకు వస్తున్నారు. ప్రతిఒక్కరి చేతుల్లోనూ కారియరో, పాట్లాలో, మూటలో ఉన్నాయి తాహతునుబట్టి.

ఎంత విశాల ప్రపంచం! ఏ జన్మలోనో ఎవరి స్వేచ్ఛకో అడ్డువచ్చానేమో! ఏ తల్లి తండ్రుల బిడ్డలనో విడదీశానేమో! లేకుంటే హఠాత్తుగా నాకీజబ్బేమిటి! బాబునూ, పాపనూ, వాళ్ళ నాన్నగారినీ వదిలి నేనిక్కడ....ఈ ఆస్పత్రిలో ఇలా పడి ఉండటమేమిటి?

అదుగో! బాబు, పాప, వాళ్ళ నాన్నగారూ వస్తున్నారు. పాప, నాన్నగారిచెయ్యి పట్టుకొని చిన్నచిన్న అడుగులు వేస్తున్నది. సంశయాకులితచిత్తనైపోయాను. పాపం! పాపనలా ఇంటినుంచీ నడిపించుకు రావడం లేదుకదా వారు? కాళ్ళు నొప్పెడతాయో, ఏమో? ఇలా పాప నడకతో వాళ్ళు నా దగ్గరికి చేరుకునే



నరికి ఆరుగంటలు కొడతారు! ఆ పుణ్యకాలం 'కాస్తా' దాటిపోతుంది!

"మీవాళ్ళు వస్తున్నారా లలితగారూ?" పక్క బెడ్ రామలక్ష్మి అడుగుతున్నది.

"ఆ!" మళ్ళీ చూపు సారించాను. ఏరీ వాళ్ళు?

"అమ్మా! అమ్మా!" ఉలిక్కిపడి తిరిగి చూశాను. పిల్లలు, వాళ్ళ నాన్నగారు నా మంచం దగ్గర నిల్చుని ఉన్నారు.

ప్రాణం లేచివచ్చింది. పిల్లలిద్దరూ నా పక్క మీద కూర్చున్నారు. వాళ్ళ ప్రాణానికి నేను వారిని వదిలి వచ్చి ఎన్నో సంవత్సరాలైనట్లుంది కాబోలు!....ఒకవేళ ఈ జబ్బు తగ్గక నేను చనిపోతే, వాళ్ళిద్దరూ ఏమైపోతారో? ఛీ ఏమిటీపాడు ఆలోచన?

"అబ్బ! ఈ పిల్లలతో చచ్చిపోయానంటే నమ్ము, లలితా, నని తెమిలేవరికి!" వారుఅలసటగా అంటున్నారు.

"మరి సామాన్యమనుకున్నారా? ఎంతకూ నా పని కాదని వస్తనేవారుగా రోజూ?"

"అదికాదోయ్! అమ్మ దగ్గరికి పోదామని బాబు, అమ్మకావాలని పాప ఒకటే గొడవ చేశారు. లేకుంటే వెధవపనిదోలెక్కా?"

"పోన్లెండి, ఎలాగూ ఓ రోజు గడిచిపోతోంది. ఇక ఇన్నితొమ్మిది రోజులు.....ఈలోపలే

# అనాథ

డిస్చార్జి చేయించుకుంటూ ఎలాగో ఓలా....."

టైమయిపోయింది. వార్డులోని మిగతా రోగుల బంధువులందరూ వెళ్ళుతున్నారు. పాప వెళ్ళనని మారాం చేస్తున్నది. "అమ్మ! అమ్మ!" అంటూ సన్నగా ఏడుస్తున్నది.

"మళ్ళీ వద్దాం పాపా!" వారు సముదాయిస్తున్నారు.

"అమ్మను కూడా రమ్మను నాన్నా." బాబు ఏడుపెలాగో ఆపుకుంటూ అన్నాడు.

"మన వెనకనే అమ్మ రిక్షాలో వస్తుంది బాబూ!" వారు పిల్లలిద్దరినీ కబుర్లు చెబుతూ తీసుకువెళ్ళుతున్నారు.

కళ్ళలో నీళ్ళు సుడులు తిరుగుతున్నాయి. క్షణమైనా ఇంటిదగ్గర నన్ను వదిలిఉండని వాళ్ళు ఎలా ఉంటారు? భగవాన్, ఏమిటీ శిక్ష!

సిస్టర్ వచ్చింది. "మందు పుచ్చుకోండమ్మా" అంటున్నది.

కన్నీళ్ళు ఆమెకు కనిపించకుండా చెయ్యటానికి విఫలప్రయత్నం చేశాను. రాత్రి జరిగిపోతున్నది. నిద్ర రావడంలేదు. ఆలోచనా తరంగాలు పైన తిరుగుతున్న ఫాన్‌లా గిరగిర తిరుగుతున్నాయి వేగంగా....

బాబు మంచినీళ్ళకు లేస్తాడు ఏడుస్తూ. నిద్రమత్తులో వారు ఎలాగో తెచ్చిస్తారు. "అమ్మకావాలి" అంటాడు. అసలే పగలంతా చేతరాని చాకిరీతో అలసిపోయిన వారికి చిరాకు వేస్తుంది వీడి ఏడుపు చూస్తుంటే. నాలుగంటిస్తారు. బాబు వెక్కిళ్ళు పెడుతూ పడుకుంటాడు బోర్లా. పాప లేస్తుంది. "పాలు" అంటుంది. "పడుకో"!–వారు కసురుకుంటారు. "అమ్మా!" పెద్దగా ఏడుస్తుంది. "పడుకోమంటూంటే?" మళ్ళీ అరుస్తారు గట్టిగా. మరింతగా ఏడుస్తుంది పాప. అమ్మకు తన ఏడుపెందుకు వినబడటంలేదో పాపకు తెలీదు. కాస్సేపటికి వారికే జాలివేస్తుంది. బాబును చిచ్చికొడతారు. పాపను బుజ్జగిస్తారు. "భగవాన్, ఎందుకిలాటి కఠిన పరీక్ష పెట్టావు? ఈ పసిపాపల క్షోభ నేపడలేను. మా లలితకు త్వరగా ఆరోగ్యం చేకూర్చు తండ్రీ!" అనుకుంటారు. "లలితా! త్వరగా రాద్దూ?" ఇల్లాగే ఆలోచిస్తూ నిద్రలేకుండా ఉంటారు. "టక్"!–చప్పుడయింది.

ఉలిక్కిపడ్డాను. మంచంకింద ఏదో చప్పుడవుతున్నది. తొంగిచూశాను. ఎవరో పాప దోగాడుతూ మంచంకింద తిరుగుతున్నది. ఆలోచనల మత్తు వదిలిపోయింది. ఎవరిపాప?


పిత్త అజీర్ణము, గుండె మంట, కడుపుబ్బరములను

వెంటనే తొలగించుటకు

ఫిలిప్స్

అసలు మిల్క్ ఆఫ్ మెగ్నీషియా

బిళ్లలు




4 బిళ్లల ప్యాకెట్టు ఒకటి 20 న. పైలు.

నమ్మకమైన ఫిలిప్స్ మిల్క్ ఆఫ్ మెగ్నీషియా కలిగియున్న ఫిలిప్స్ బిళ్లలు, కుటుంబములోని వారందరు ప్రయోజనముతో కూడి అతి త్వరితమయిన ఉపశమనము పొందుటకు చక్కటి సాధనము.

పైత్య వికార అజీర్ణము బాధించుచున్నప్పుడు ఫిలిప్స్ బిళ్లలు కొన్ని నమలండి. వెంటనే యివి గుండెలోని మంట, పొట్ట ఉబ్బరపు బాధ, పిత్తరసము మొదలగు వాటిని నివారించి నోట అరుచి, దుర్వాసనలను పోగొట్టును.

కుటుంబమున కంతటికి పొదుపుగా పనికి వచ్చేటట్లు 75 మరియు 150 బిళ్లలుగల సీసాలలో కూడా లభిస్తున్నాయి. నేడే వాడి చూడండి.

ఈ బిళ్లలు ఇంకా పదిలంగా ఉండేందుకు అల్యూమినియం కాగితములో చుట్టబడి ఉన్నవి.

రిజిస్టర్డు వాడుకదారునిచే తయారుచేయబడినది.
బెన్ మెడికల్ స్టోర్స్ (మాన్యుఫాక్చరింగ్) ప్రైవేట్ లిమిటెడ్.

ఇక్కడికెలా వచ్చింది? అసలిక్కడెక్కడా ఈ వయసు పిల్లలుండరే? ఈ వార్డులో అసలు బిడ్డల తల్లులుండడానికే వీల్లేదు! మరి ఎక్కడిదీ పాప? మెల్లిగా పాపను మంచం కిందినుంచి పైకి తీసుకున్నాను. సుమారు రెండేళ్ళుంటాయి. తెల్లగా, సన్నగా, అందంగానే ఉంది. భయం భయంగా చూస్తున్నది నావైపు. చుట్టూ చూచాను. నాతోటి రోగులందరూ నిశ్చింతగా నిద్రపోతున్నారు. నైట్‌డ్యూటీ సిస్టర్ కూడా తల బల్లమీద పెట్టి, కుర్చీలోంచి వంగి నిద్ర పోతున్నది.

రహస్యంగా అడిగాను "పాపా! అమ్మేదీ?"

పాప భయంగా దిక్కులు చూస్తున్నది. ఎవరేనా మతిమరుపుతల్లి సాయంత్రం ఏ రోగినో చూడడానికివచ్చి, వదిలి వెళ్ళలేదుగదా? పాపకు మాటలుకూడా రానట్లుంది. పాపనెత్తుకొని సిస్టర్ దగ్గరకు వెళ్ళాను.

"సిస్టర్! సిస్టర్!"

ఉలిక్కిపడి లేచింది.

"ఏమిటమ్మా?"

"ఈపాప ఎవరో నా మంచందగ్గరకొచ్చింది.."

"అదా? ఇంకా ఏమో అనుకున్నాను. దానికి నిద్రరాదు. బ్రహ్మరాక్షసి. తెల్లవార్లూ ఇలాగే తిరుగుతుంటుంది...ఇలా తే. ఆయాలకిచ్చి వస్తాను."

విసురుగా నాచేతిలోంచి పాపను లాక్కువెళ్ళి పోయింది సిస్టర్. బ్రాన్పడిపోయాను. ఎవరా పాప? ఆ సిస్టరెందుకలా విసుక్కుంటున్నది? ఏమీ అంతుబట్టలేదు. రాబోతున్న నిద్రకూడా వెనక్కు వెళ్ళిపోయింది.

* * * *

"రాత్రి బాగా నిద్రపట్టిందా, లలితా?" డాక్టర్ యామిని అడుగుతున్నది. తలూపాను.

"పిల్లల్నీ, వాళ్ళ నాన్నగార్నీ గురించి బెంగ పెట్టుకోలేదుగదా?" ఆవిడ నవ్వుతున్నది.

శుష్కహాసం చేయబోయాను...హఠాత్తుగా నా దృష్టి దూరాన ఒక రోగి మంచంక్రింద పడిన ద్రాక్షపళ్ళు తింటున్న పాపమీద పడింది. రాత్రినే చూచిన పాపే!

"డాక్టర్ ఆ పాప....." అనబోయాను.

యామిని క్షణం అటువేపు చూచి నవ్వింది.

"సరోజా? అదంతే. ఎవరేం పెట్టినా తింటుంది." ఆవిడ కదిలివెళ్ళిపోయింది. పాప పేరు సరోజ అన్నమాట.

ఇంజక్షన్ చేయటానికి హౌస్‌సర్జన్ ఒకావిడ వస్తున్నది. దోవలో సరోజ కూర్చుని చప్పట్లు చరుచుకుంటున్నది.

"ఛ. డర్టీ క్రీచర్. ఎక్కడ చూచినా నువ్వే!" ఒక చేత్తో లాగి పక్కన కూలేసింది, నిర్జీవవస్తువులా.

గుడ్లనిండా నీరు కుక్కుకుని బిత్తరపోయి చూస్తున్నది సరోజ.

"దీని నెందుకిలా తిరగనిస్తారు సిస్టర్?" అదే హుందాతో అడుగుతున్నది ఆ

**తన బిడ్డకోసం తల్లి ఏమైనా చేయగలదు, సర్వస్వాన్ని సంతోషంతో త్యజించగలదు. అలాంటిది బిడ్డనే త్యజించే స్థితికి తల్లి దిగజారిందంటే దానికి తగిన కారణం ఉండితీరుతుంది. అది సర్వానర్థాలకు మూలకారణమైన దారిద్ర్యం కావచ్చు లేక జన్మకారకుని పట్ల ద్వేషం కావచ్చు. ఏమైనా తల్లి విడిచిన బిడ్డగతి?**

కాబోయే లేడీడాక్టర్.

"ఏం చెయ్యమంటారండీ? ఒక చోట ఉంటేగా? ఎన్ని మార్లారూములో పారేసినా, మళ్ళీ బయటికి వస్తుంది!" సిస్టర్ చిరచిర లాడుతూ లాక్కువెళ్ళింది పాపను.

ఎవరికీ సంబంధించనిదా పాప. అందరికీ అసహ్యమే. చిరాకే. ఎందుకనో? డాక్టర్లందరూ వెళ్ళిపోయారు. నర్సులూ వెళ్ళారు భోజనాలకు. పక్కబెడ్ రామలక్ష్మికేసి చూచాను. ఆరవసారి టిఫిన్ తింటున్నది. లాభం లేదు. ఇప్పుడడిగినా ఆమె చెప్పలేదేమో!

"ఏమిటలా చూస్తున్నారు? మీకాకలి కావటంలేదూ? నాకాశ్చర్యంగా ఉంది మిమ్మల్ని చూస్తుంటే. ఉదయమనగా కాస్త టిఫిన్నూ, కాఫీ పుచ్చుకున్నారు. ఇందాక భోజనం చేశారు. అంతే. ఈలోపల ఆహారం ఏమీ పుచ్చుకోలేదు గదా? మీ కాకలి కాలేదేమిటి?" అంది రామలక్ష్మి నన్నో వింతమృగాన్నిలా చూస్తూ.

"ఆ పాప ఎవరో మీకు తెలుసా?" అడిగాను వీలుచిక్కగానే.

"ఆ! ఎవరో కని పారేసి వెళ్ళారు." ఒక్క ముక్కలో తేల్చేసింది మరో పొట్లం విప్పుకుంటూ.

"అంటే?"

"అంటే ఎవరో ఎక్కడో కని, ఈ పాపని ఆస్పత్రి స్నానాల గదిలో పారేసి వెళ్ళిపోయిందిట రెండేళ్ళక్రితం. ఆస్పత్రి నౌకర్లు చూచి, మూవరింటెండెంటుకు తెల్పితే, అప్పట్నుంచీ ఇక్కడే పెంచుతున్నారు దీన్ని."

"ఎవరు పెంచుతున్నారు?" పిచ్చి ప్రశ్న అని కూడా తోచలేదు.

"అందరూ. నర్సులూ, డాక్టర్లూ, రోగులూ, ఆయాలూ, వచ్చే పోయేవాళ్ళూ అంతాను."

చెబుతూన్న రామలక్ష్మికే ఊహ పోయిందో, గబగబలేచివెళ్ళి తను తింటూన్న ఫలహారం కాస్త అక్కడే తిరుగుతున్న పాప నోట్లో వేసింది.

"ఛ. ఛ. ఏమిటది? అలా మన ఎంగిలి పెడితే, పాపం ఆ పాపకు జబ్బు చెయ్యదూ?" ఉండబట్టలేక అడిగాను.

"ఊహూ! ఏమీ చెయ్యదు. అందరూ పెడతారు. పెట్టకుంటే అదే ఏరుకుని తింటుంది." సరోజకు పారబోయింది. నోట్లో పదార్థం గుండెలమీదా, పొట్టమీదా పడింది.

**పవని నిర్మల ప్రభావతి**

"ఛ. అలా ఉమ్మేస్తావేం?" ఓపిక చేసుక లేచివెళ్ళి రెండు తగిలించింది రామలక్ష్మి.

ఆ రెండు దెబ్బలూ సరోజ వీపు మీదకాదు....నా హృదయంమీదే పడ్డాయి.

"అమ్మా!" అంటూ ఏడుస్తోంది సరోజ దిక్కులు చూస్తూ.

దిగ్గున లేచి వెళ్ళాను. హృదయానికి హత్తుకున్నాను.

"అమ్మా!" హృదయవిదారకమైన ఆ పసిపాప పిలుపుకు పలికే "అమ్మ" ఎవరు? తలిదండ్రులు లేని పిల్ల. తల్లికి పనికిరాని పిల్ల. ఆ ఇద్దరూ చేసిన తప్పుకూ, పాపానికీ సాక్షీభూతమైన పాప. ఆ తల్లిదెంత వజ్రసంకాశ హృదయమో! క్షణకాలం ఆలోచించిందా, తాను పరిత్యజించేముందు? ఈనాడు ఈ దృశ్యాన్ని ఒక్కసారి చూస్తే, కనీసం ఊహించిఉంటే అలాపారేసి వెళ్ళేదా?

సరోజ ఏడుపు మానేసింది. నావేపు ఆశ్చర్యంగా చూస్తున్నది.

"బిస్కెట్ తింటావా సరూ?"

బిస్కెట్ తీసిపెట్టాను. నా బెడ్ మీద కూర్చుని తింటూంది. పదేపదే ఆ చిన్నారి కన్నుల్లో వింత కనిపిస్తున్నది. బహుశా ఇంత క్రితమెవరూ ఇలా బుజ్జగించలేదేమో! కాస్సేపటికి అల్లాగే పడుకొని నిద్రపోయింది. టవల్ కప్పాను.

"మీకు పిల్లల్లేరా ఏమిటే, చాన్నాళ్ళా దగ్గరకు తీశారు?" దూరంగా ఉన్న బెడ్ మీదున్న కనకసుందరి ఖంగున ప్రశ్నిస్తున్నది.

చటుక్కున చుట్టూ తలెత్తి చూచాను. దాదాపువార్డులో వారంతా నావేపు వింతగా చూస్తున్నారు. ఏదో చేయరానిదని చేస్తున్నట్లున్నాయి ఆ చూపులు.

సాయంత్రం వారు, పిల్లలు వచ్చారు. సందడికి సరోజ లేచింది.

"ఎవరిపాప?" వారడిగారు. చెప్పాను.

"పాపం!" అన్నారు.

వెళ్ళుతూ వెళ్ళుతూ సరోజ కోసం బిస్కెట్లిచ్చి వెళ్ళారు.

"అమ్మా, ఈ పాపనుకూడా మనం తీసుకుందామా?" బాబు ప్రశ్న నా హృదయాంతరాళాల్లో మార్మ్రోగుతున్నది.

సరోజ ఎక్కడికో వెళ్ళిపోయింది. ఎవరికో ముద్దొచ్చి చంకనేసుకువెళ్ళారట.

రాత్రి గడుస్తున్నది. నిద్ర దూరమయింది.

**(తరువాయి 28 వ పేజీలో)**

ఖాటిద్గ్గరే హాయిగా ఉండేది. పగలంతా శ్రమ పడినా, రాత్రిళ్ళు విశ్రాంతిగా నిద్రపోయేదాన్ని. స్నానాలగదిమీద్కు నడిచాను. అక్కడసలు లైటు లేదు. కాలికేదో మెత్తగా తగిలింది. వంగి చూశాను, చేత్తో తడుముతూ. సరోజ! ఆ తడిలో, గలీజుగా ఉన్నచోట పడుకొని నిద్ర పోతున్నది. గుండెలు పిండినట్లయ్యింది. ఎంత క్రూరాత్మురాలా తల్లి! భుజం మీద వేసుకున్ని పడుకోబెట్టుకున్నాను.

ఆయా వచ్చింది కాస్సేపటికి. "ఏదీ అది? ఓ! మీ దగ్గరుందామ్మా? నా పక్కన లేకుంటే, ఏ మెట్లమీదనుంచో దూకి వచ్చింది కాబోలి హడలి చచ్చాను" అంది.

"బాత్‌రూం దగ్గర పడుకొని నిద్రపోతోంది పాపం......."

"దానిబుద్ధికంతే. తల్లి అక్కడేగాపారేసెళ్ళింది? మొన్నోసారి మూపర్నెంటు తనిఖీకొచ్చాడు. మెట్లమీదనుంచి పడి గాయం చేసుకుందిది. దాంతో అందర్నీ కేకలేశాడు మూస్కేదని. పాడు పిల్ల! తను పడి మాకు చీవాట్లు తెస్తుంది."

సరోజను భుజాన విసురుగా వేసుకుని వెళ్ళింది ఆయా.

అప్తమామా సరోజ నాదగ్గరే తారట్లాడు తున్నది. ఇంతకు ముందులా బుంగమూతి పెట్టుకొని కూర్చోవడంలేదు. ఆ చిన్ని కళ్ళల్లో వింత వెలుగు కన్పిస్తున్నది. ఏ పన్నో జ్ఞాపకం వచ్చి, రొట్టె, పాలు ఇవ్వగానే దోగాడుతూ నా దగ్గరకు పరుగెత్తుకు వస్తున్నది. నడక రాలేదు.

పాయంత్రం వారు వస్తూ చిన్నగౌను కొని తెచ్చారు. సరోజకు తొడిగాను. కొత్తగౌనులో సరూ ఎంతో అందంగా ఉంది. నైట్ డ్యూటీ సిస్టర్లు అంతా పొగయ్యారు. స్టాఫ్ నర్సుకూడా మంచి చలాకీ మనిషిలా ఉంది. అందరితో నవ్వుతూ కులాసాగా కబుర్లు చెబుతున్నది. సరోజ పక్కగా వెళ్లుతున్నది.

## అనాథ

( 25 వ పేజీ తరువాయి)

"సరూ! రామ్మా!" ఒక సిస్టర్ ముద్దుగా ఎత్తుకుంది.

"అమ్మేది సరూ, మీ అమ్మేదీ?" అడిగింది స్టాఫ్‌నర్సు.

సరోజమళ్ళీ చుట్టూ కలయచూస్తున్నది.

"లేదు. లేదు. నీకు అమ్మలేదు"—మరో సిస్టర్ పెంయ్య తిప్పుతూ తన భాష ఆ పాపకు అర్థమయ్యేలా చెబుతున్నది.

సరోజ బిక్కమొగం వేసింది. తళుక్కుమని సరూ చూపు ఒకసారి నామీద పడి మరలింది.

"అమ్మ" అంటున్నది. అమ్మలేని ఆ పాపకు "అమ్మ" అనడం మాత్రం తెలుసు. అమ్మెవరో ఏం తెలుసు?

"అదో ఆ ఏడుపు మొహమే పెట్టొద్ద న్నాను....."స్టాఫ్‌నర్సు సరోజ బుగ్గమీద గిల్లే సింది. "అమ్మా!" సరోజ పెద్దగా ఏడుస్తున్నది.

"పక్కీ! కాస్సేపయినా నవ్వవుకదా?" స్టాఫ్ నర్సు తనచేతుల్లోకి లాక్కుంది.

సరోజ ఏడుస్తున్నది. ఆమె నవ్వుతున్నది. "బాగా ఏడు. గట్టిగా ఏడు. మొద్దు" అంటున్నది నవ్వుతూనే.

సరోజ వెక్కిళ్ళు పెడుతున్నది. వార్డులో అంతా సినిమాలా చూస్తున్నారు ఆ దృశ్యాన్ని చిరునవ్వులతో. సరోజ ఆమె చేతుల్లోంచి గింజాకుంటున్నది.

"మొద్దు. కూర్చో." కింద వదిలేసి వెళ్ళింది స్టాఫ్‌నర్సు.

అంతా అనుసరించారు. ఊపిరి బిగబట్టు కుని ఉన్న నాకు ఒక్కసారిగా వెయ్యేనుగుల బలం వచ్చింది. పరుగెత్తుకువెళ్ళి సరోజ నెత్తుక వచ్చాను.

"ఎందుకమ్మా సరూ? ఏడవకు." సరోజ కన్నీళ్ళతో నా పమిటంతా తడిసిపోయింది.

అలసి నిద్రపోయింది సరోజ. పడుకో బెట్టాను. అనుకోకుండా కళ్ళు సరూ తొడమీద పడ్డాయి. తొడంతా కంది, దద్దురుకట్టి ఉంది. సరోజ నర్సు చేతుల్లో తన్నుకుంటున్న దృశ్యం మెదిలింది. నవ్వుతూన్న ఆ నర్సు ముఖం దెయ్యం ముఖంలా వికృతంగా కన్పిం చింది.

"సరూ! పిచ్చితల్లీ! ఇలాటి ఎందరు క్రూరుల చేతుల్లో నువ్వు పెరగాలో!"

ప్రశాంతంగా నిద్రిస్తున్న ఆ పసిపాప కేం తెలుసు నా ఆవేదన?

అత్తయ్య వస్తున్నదనీ; తనూ, పిల్లలూ స్టేషనుకు వెళ్లుతున్నామనీ; ఆస్పత్రి కీరోజు రావడానికి వీలుపడదనీ కబురు చేశారు వారు. ఏమీ తోచలేదు. వార్డులన్నీ దాటి, ఆరు బయటికి వచ్చాను. డాక్టర్ యామిని ఆటే వెళ్ళ తున్నది ఒంటరిగా.

"డాక్టర్!" పిలిచాను.

"ఏమ్మా? ఏం కావాలి?" యామిని వచ్చింది.

"కాస్సేపు మాట్లాడడానికి వీలౌతుందా?"

"తప్పకుండా! పనేమీలేకే ఇక్కడికి వచ్చాను నేను."

"డాక్టర్, సరోజనలా హింసిస్తారెందుకూ అంతా? పోనీ ఎవరేనా పెంచుకునేవాళ్ళ కివ్వ గూడదూ?"

నిన్నరాత్రి నే చూచిన దృశ్యంతో సహా అన్నీ ఏకరువుపెట్టి, మనసులో ఉన్న మాట అడిగేశాను.

"ఎవరూ పెంచుకోరు లలితా!" యామిని నిట్టూర్చింది.

"ఎందుకని?"

"మొదటిది: తల్లికే బరువయినబిడ్డ, అంద రికీ బరువే! ఇక రెండోది: ఆస్పత్రి నిబంధ నలు."

"ఆ పాప పోషణకూ, చదువుకూ, జీవితంలో స్థిరపడేవరకూ—అంటే మైనారిటీ తీరేవరకూ కావలసిన ఆస్తి ఇంత అని నిర్ణయిస్తుంది ఆస్పత్రి కమిటీ. అది ఆ పాపపేరిట ముందే రిజిష్టర్‌చేసి ఆస్పత్రి అధికారుల కివ్వాలి పెంచుకో దలచినవారు. ఆ తర్వాత అధికారులు ఒప్పు కోవాలి. ఆ తర్వాత జిల్లాకలెక్టరూ వగైరాల దగ్గర సర్టిఫికేట్ తెచ్చుకోవాలి....ఇంకా ఇంకా ఇలాటివే ఎన్నో...."

నేను ఆలోచిస్తూ ఉండిపోయాను.

"పైగా కులగోత్రాలులేని ఆ పాపను పెంచు కోడానికి చాలామంది సాహసించరు..."

వార్డులోకి వచ్చేశాను. మంచంకోడు దగ్గర సరోజ కూర్చుని ఉంది! మాతృప్రేమ తెలియని ఆ పాపకు అనురాగాన్ని చవిచూపిం చాను ఊరుకోకుండా. రేపు నే వెళ్ళిపోతే? ఒక సారయినా అనురాగాన్నీ, వాత్సల్యాన్నీ రుచి

వాస్తు శిల్ప సౌందర్యం



ఫోటో—ఎస్. శేషగిరిరావు (మద్రాసు-4)